12 పేజీలు అర్ధణా.

ప్రతి గ్రామం పత్రికల్లో నిండాలె. పతిఒక్కరు చదువు కోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నం పెట్టేది నేను-

తిండిలేక నులమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సరం చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందిం చాలంటే ఇదే—

సంపుటము 9 | శుక్రవారము - 4-3—38. - నెల్లూరు | సంచిక 10-9

# మద్రాసు ప్రభుత్వ బడ్జటు

## 1938-39 సం॥ నకు

మొత్తము ఆదాయము 160809 వేలు

,, వ్యయము 158051 వేలు

—x—

క్రొత్త పన్నులు లేవు

భూమిశిస్తు ముజరాలు 7515 వేలు.

అభివృద్ధికార్యాలకు, ఋణములిచ్చుటకు 1¼ కోట్లు అప్పుచేయబడును.

ఖర్చులు తగ్గింపువలన మిగులు.

| | | |
|---|---|---|
| జీతాలు తగ్గించినందువలన | 41 | వేలు |
| గౌరవ వైద్య ఉద్యోగులను నియమించినందువలన | 4 | ,, |
| ఖైదీలను విడుదల చేసినందువలన | 50 | ,, |
| ఊటీ ప్రయాణాలు విరమించినందువలన | 50 | ,, |

బట్టలవర్తకులపై పన్నువలన 100 వేలు ఆదాయము వచ్చును.

నిమ్నజాతులు:— వీరికి సౌకర్యములు కలిగించబడును. వీరి కోఆపరేటివ్ సంఘాలకు గుమాస్తాలు ఇవ్వబడుదురు. రిజిస్ట్రేషన్ ఖర్చులు మొదలగునవి సాయముచేయబడును. ఇండ్లు కట్టుకొనుటకు, స్థలములు కొనుటకు అప్పుయిచ్చుటకు 1124 వేలు ప్రత్యేకింపబడినది.

మద్యనిషేధము:— అక్టోబరు 1వ తేదినుండి కడప, చిత్తూరు జిల్లాలలో మద్యనిషేధము అమలు పెట్టబడును. దీనివలన యీ సం॥ నష్టము రు 800 వేలు.

పుల్లరిరేట్లు:— ఏప్రెలు 1-వ తేదినుండి అడవులలో పుల్లరిరేట్లు సగానికి సగము తగ్గించబడును. ఇందువలన నష్టము రు 807 వేలు.

## క్రొత్త స్కీములు:—

సాధారణవైద్య, పట్టణగ్రామ నీటిపారుదల కొరకు, 125 సెకండరీస్కూళ్ళలో హిందూస్తానీ నేర్పుటకును, పచ్చయప్ప కాలేజీలకు క్రొత్తభవన నిర్మాణమునకును, పోలీసు లాకప్పులలోవుండు అండర్ ట్రియల్ నిర్బంధితులకు పక్కలు యిచ్చుటకును ఏర్పాట్ల కొరకు రు 500 వేలు ప్రత్యేకించబడెను.

చేనేతను, ఖాదీని ప్రోత్సహించుటకు రు 200 వేలు.

స్కీముల కన్నిటికిని కలసి రు 1800 వేలు నిర్ణయించబడెను.

పెద్దపెద్ద థెర్మల్ స్టేషనులు, కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విశాఖపట్టణములలో స్థాపింతురు.

రాయలసీమలో నీటివసతి కలిగించుటకు గొట్టంనూతులు, పవరుపంపులు యేర్పాటుచేయబడును.

పాపనాశం హైడ్రో థెర్మల్ స్కీము ఆరంభించబడును. దీనివలన మధుర, రామ్నాడ్, తిరునల్వేలి జిల్లాలకు లాభమగును. మలబారు, తిరుపతులకి పంబారా స్కీములని లాభములు కలిగించుటకు ప్రయత్నములు జరుగును.

## రైతులకు ఋణములు.

రైతులకు ఋణములిచ్చుటకు రు 11755 వేలు నిర్ణయించబడెను.

ఋణముల చట్టమువలన లాభముపొందుటకు వ్యవసాయదారులకు అప్పులిచ్చుటకు రు 5000 వేలు నిర్ణయించబడెను.

వ్యవసాయిదారులు ఇండ్లుకట్టుకొనుట వగయిరా యితరపనులకు అప్పులిచ్చుటకు రు 727 వేలు నిర్ణయించబడెను.

మద్రాసు కార్పొరేషన్ ఇతర స్థానికసంస్థలకు అప్పులిచ్చుటకు రు 5884 వేలు. ఈ అప్పు ముఖ్యముగా నీటి సప్లయికి, మురుగుకాల్వలకు ఇండ్లుకట్టుటకు, ఎలక్ట్రిసిటీకిగాను యివ్వబడును.

పరిశ్రమలకు నిమ్నజాతులకు రు 677 వేలు ప్రత్యేకింపబడెను.

నిర్మాణముల వ్యయము రు 13400 వేలు అని అంచనావేయబడెను. ఈ మొత్తము నీటిపారుదల కొరకును, ఏలక్ట్రిసిటీ కొరకును, వైద్యాలయములు కట్టుటకు వినియోగింపబడును.

1936-87 సం॥నం బడ్జటులో 1938-39 బడ్జటును పోల్చినయెడల విద్యకు రు 525 వేలు, వైద్య సహాయమునకు రు 500 వేలు, ఆరోగ్యమునకు రు 2000 వేలు, నిమ్నజాతులకు రు 225 వేలు, వ్యవసాయము, పశువైద్యము, కోఆపరేటివ్ సొసైటీ అప్పులకు రు 400 వేలు అధనముగ యివ్వబడినది.

తుంగభద్ర ప్రాజెక్టు విషయము ఇంకను మైసూరు, హైదరాబాదు, ఆలోచనలోనే వున్నదికాన ఈపని శీఘ్రంగా తలపెట్టుటకు వీలులేదట.

భవాని ప్రాజెక్టును గురించి పరిశీలన జరుగు చున్నది.

—

## రాజగోపాలాచారిగారి ఉపన్యాసం.

—

అసెంబ్లీలో బడ్జటును ప్రవేశపెట్టుచు ప్రధాని రాజగోపాలాచారిగారు గావించిన ఉపన్యాసంలో యిటుల తెల్పిరి:—

రాజకీయరంగముపై రెండు కారుమేఘములు అలముకొని కొంతసేపు చీకటులు గ్రమ్మినవి. సంయుక్తరాష్ట్రములు, బీహారులందు ద్వంద్వప్రభుత్వ పిశాచము తనపాతస్థానమును విడువలేక ప్రజాప్రతినిధుల స్వాధీనమైన నూతన రాజ్యాంగాధికారపు పీక నులిమివేయ ప్రయత్నించెను. అందుచే కాంగ్రెసు బాధ్యతస్థానమును విడువవలసివచ్చెను. అంతయు సర్దుకొనినందుకు సంతసమగు చున్నది. కాని యీపిశాచమును పారద్రోలినగాని బాధ్యతాయుత ప్రభుత్వము నందు విశ్వాసము భద్రతకుదురదు.

ఇక కేంద్రప్రభుత్వ సమస్యయొకటి యున్నది. అఖిలభారత ఫెడరేషను అను ముచ్చటైన పేరుపెట్టినను, అది రాష్ట్రప్రభుత్వముల తీర్చి దిద్దుటకు సిద్ధముగనుండును. ఇంతకన్న మంచి కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వములకు నిజముగ సత్తువనియగలది స్థాపించు తెలివితేటలు బ్రిటిషు యజమానులకు కుదురునో కుదరదో యింకను సందేహముగనున్నది.

దీనికొరవ 8 వ పేజీలో చూడుడు.




స్విట్జర్లాండులో రైలు స్టేషన్లలో ఒక యంత్రము నుంచు ప్రయాణీకులు నిలబడి రేపోటికి రైలు టిక్కెట్టు కావలెనో నాదించినచో వెంటనే వారికి టిక్కెట్టు లభించు సాధనము నిర్మింపబడి యున్నది.

* * *

జకోస్లోవేకియా ముఖ్యపట్టణమగు ప్రేగువద్ధ భూమిక్రింద గొప్ప ఆసుపత్రిని నిర్మించి రోగులు విశ్రాంతిగా నుండుటకు వసతులు కల్పింపబడి యున్నవి.

* * *

పిల్లలలో విద్యయందు దండించుటవల్లనేగాక పిండిని విసరించుటవలనకూడ అనేక రోగములు కల్గుచున్నవి.

* * *

యుగోస్లేవియాలో అనేక మాసాలుగా దీనికి రెండుగ్రుడ్లను ఒక కోడి పెట్టుచున్నది.

* * *

జనరల్ గోరింగుకు పుట్టినదినము కానుకలిచ్చిన కానుకల్లో వివాహాలాపంజీ ఒక పిల్లిపంపబడింకట.

* * *

టీహారు రాష్ట్రంలో లాహిరియాసరాయి అనే వూర్లో ఒకడు ఖద్దరుగుడ్డ కొనియిమ్మనగా, డబ్బు లేక తండ్రి మిల్లుగుడ్డకొని తెచ్చాడు. కొడుకది సహింపలేక ఒక గదిలో వురిపోసుకొని చనిపొయ్యాడు.

* * *

ఇంగ్లాండులో ఆడవారు పొడుగగాను, సన్నగాను అగుచున్నారని లండను వాగరక నిపుణుల అభిప్రాయం.

* * *

అమెరికా దేశంలో ఒక బిడ్డ ఆరవమాసా న్నంటే మాటలాడ మొదలిడెను.

* * *

జపాను దేశపు రాజధాని నగరం టోకియోలో 485 గ్రంథాలయం ఉన్నాయి. 100 కి 100 గురు చదువుకున్నవారు.

* * *

ప్రపంచంలో యేడాదికి తయారయ్యే 81000 వేల టన్నుల బంగారంలో 1825 వేల టన్నులు మాత్రమే ఇండియాది.

* * *

టీకప్పుల అడుగున మిగిలిపోయి వృధా అయ్యే చక్కెర ప్రపంచం మొత్తంమీద ఏడాదికి 808 వందల టన్నులకు మించి ఉంటుందని అంచనా వేయబడింది.

---

అల్లూరు సభ.

---

స్థానిక శా॥ సో॥ పాఠశాలవారి యాజమాన్యమున 18-2-38 తేదీన బి. శేషయ్యగారి అధ్యక్షతన సభజరిగెను. వేమూరు లక్ష్మయ్య, బి. శంకరయ్య గారలు చీరాల కాల్పులను గురించి కాంగ్రెసు మంత్రుల రాజీనామాల గురించి మాట్లాడిరి. అనేక తీర్మానములు గావింపబడెను.

---

# పెండ్లిండ్ల విశేషాలు

తూర్పు గ్రీన్‌లాండులోనూ, ఫ్యూజియాన్సులోనూ వధువు తల్లి అయితేకాని వివాహం పూర్తికాదు.

* * *

పెరుగ్వేలోని ఛాకోలో నివసించే లెంగ్వా ఇండియన్లలో ఒకపిల్ల పుట్టేవరకు పెళ్లి చట్టసమ్మతంకాదు. కొంతకాలంలో పిల్లలు పుట్టకపోతే వివాహాలు రద్దుకావచ్చు.

* * *

సెంట్రల్ బ్రెజిల్లో బొరోరా జాతులలో వధూవరులు బిడ్డపుట్టేవరకు అత్తవారింట్లోనే వుండిపోతారు.

* * *

కొలిడియన్ జాతుల్లో వధువు సంతానం కలిగేవరకూ పుట్టింటిలోనే వుంటుంది.

* * *

అలియూట్ జాతుల్లో వధువు ఒక నియమిత కాలం పుట్టింట్లోవుంటుంది. కాని ఈ నియమిత కాలంలో సంతానం కలిగితే భర్త పిలుచుకపోవుటకు అధికారంకలదు.

* * *

క్వీన్సు ల్యాండులోని ఉత్తర, పశ్చిమ, మధ్య మధ్భాగాల్లోని ఆదిమనివాసుల్లో భార్య తాను బిడ్డతల్లి అయ్యేవరకు మగనికి వంటచేసిపెట్టడానికి అర్హతలేదు.

* * *

దక్షిణ ఇండియాలో నీలగిరి కొండలమీద నివసించే బడాగాలు అన్నే జాతిలో భార్యకు గర్భంకలిగి ఐదోనెల దాటితేగాని వివాహబంధం పూర్తికాదు.

* * *

కాంగోలోని దక్షిణపు కాంబలాలో పిల్లపుట్టడం నిశ్చయం అయిన తరువాతనే వివాహం నిశ్చయమైంది అవుతుంది.

* * *

మధ్య ఆఫ్రికాలో ఫాన్ జాతుల్లో సంతానం కలిగేవరకు భర్త అత్తవారింట భార్యతోవుంటాడు. ఆరోజుల్లో అల్లుడు ప్రతిరాత్రి మామగారితో కలిసి భోజనంచేయవచ్చు.

* * *

పూర్వపు కాకీజాతుల్లో వరుడు తనకు కాబొయ్యే మామను మూడేండ్లు సేవించాలి. ఈ మూడు సంవత్సరాల్లోను కాబొయ్యే పెండ్లాంతో స్వేచ్ఛగా సహచర్యం అనుభవింపవచ్చు. ఆమె గర్భంధరిస్తే పెళ్లిచేసుకోవాలి, ఓలిధనం ఇయ్యాలి

* * *

బోర్నియోలోని అడవిజాతుల్లో యువతీయువకులు యథేచ్ఛగా విహరించవచ్చు. కాని గర్భధారణం కలిగితే మాత్రం వివాహం నిర్బంధం.

* * *

టహిటీలో ఉంపుడుకత్తె పిల్లను చంపివేయడానికి తండ్రికి అధికారంకలదు. అలావ్యయం బ్రతికివుండనిస్తే అతను ఉంపుడుకత్తె న్యాయసమ్మతమైన భార్యాభర్తలవుతారు.

---

శిల్పకు కావలసిన ఇంజనులను విదేశాలనుండి తెప్పించడానికి బదులు ఇండియాలోనే తయారయ్యేటట్లు ఇండియా ప్రభుత్వంవారు యీదేశంలో పరిశ్రమ స్థాపించవలెనని ఢిల్లీ అసెంబ్లీ సభలో ఒక తీర్మానము గావింపబడెను.


## వీనస్ అస్యూరెన్సు కంపెని

లిమిటెడ్ — స్థాపితము : 1920

ప్రధాన కార్యాలయము:— ఢిల్లీ


| | | |
|---|---|---|
| 1 | జారీచేసిన పట్టాలు | 4,50,00,000 |
| 2 | ఇచ్చిన క్లయిముల మొత్తము | 17,00,000 |
| 3 | సెక్యూరిటీగా గవర్నమెంటుకు చెల్లించిన ధనము | 2,00,000 |
| 4 | శాశ్వతనిధి ... | 7,50,000 |
| 5 | ఇంటరిం బోనసు యావజ్జీవిత పట్టాలకు | 15/- |
| | ఎండోమెంటు పట్టాలకు | 12/- |

వివరములకు:— సూపరింటెండెంటు,
24, సెకెండు లైను బీచి,
మదరాసు.

ప్రకటన: కె. మునుస్వామి నాయుడుగారిని ఉత్తరభాగమునకు ఇనస్పెక్టరుగా నియమించిరి.

1932 నుండి నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన

## డాక్టరు. యం. కె. కోరా గారి దంత చికిత్సశాల



పరిశుభ్రమైన దంతములవలన మనశరీరమునకు ఆరోగ్యము కలుగుచున్నది
ఆరోగ్యమే మహాభాగ్యము.
దంతములు నమ్మకముగా గ్యారంటీగా కట్టబడును.

అడ్రసు:— డాక్టరు. యం. కె. కోరా.
(రామకృష్ణయ్యరు కాఫీహోటలు ఎదుట వుండు
ఆర్. సుబ్బయ్యనాయుడుగారి మిద్దెలో)
ట్రంకురోడ్డు నెల్లూరు.

## పక్షవాతానికి అమోఘమైనమందు

ఈమందు 100 సం॥లుగా మా పెద్దలువాడి గుణాన్ని పొందిరి—
ఎంతతీవ్రమైన పక్షవాతంలోనైనా ఆశ్చర్యకరంగా గుణమిచ్చును—
మా అనుభవంలో 100 కి 90 కేసులు గుణమిచ్చినవి—
మిగతవివరాలు ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా—

వారం మందు రు 5.

—బొమ్మా కేశవులు.
పక్షవాత స్పెషలిస్టు,
సంతపేట, నెల్లూరు.

సెంట్రల్ స్టూడియోస్ వారి తెలుగు టాకీ రత్నము.

# ★ తుకారాం ★



సి. యస్. ఆర్. ఆంజనేయులు, సురభి కమలాబాయి,
బాలసరస్వతి ఆంధ్ర సినిమా నాటక
రంగములలో ఆంధ్రుల అభిమానము
చూరగొన్న ప్రసిద్ధతార లింకెందరో
యీ టాకీలో పాల్గొన్నారు.

ఆంధ్రనాటక రంగమున తుకారాం ఆబాల గోపాలము ఎరింగినదే; తుకారాం పాత్రవహించుటకు అద్వితీయుడగు నటకునితో,
క్రొత్త పద్ధతితో సాంకేతిక ప్రవీణుల పరిశీలనక్రింద తయారు చేయబడినది.
చిత్రములో సి. యస్. ఆర్. అమృత గానము, సురభి కమలాబాయి అద్భుత నటనా చాతుర్యము,
బాల సరస్వతి దయనీయమైన భూమిక, ఇతర నటీనటుల నటనా సమర్థత మిమ్ములను ముగ్ధులను చేయగలవు.

పాండురంగ భజన యీ చిత్రంలో ఒక ప్రత్యేక ఆకర్షణ.

ప్రతివారును తప్పక చూడవలసిన చిత్రము.

ఆంధ్రదేశ మంతటను విజయ స్వాగతాలు అందుకొంటున్నది.

మీమీనగరములలోని థియేటర్లలో విడుదలకై వేచియుండుడు

For Booking Apply to:

## Central Studios Ltd.,

COIMBATORE.

# వివిధ విషయాలు

## చీరాల కాల్పులు.

గత నెల 14 తేది చీరాలలో జరిగిన కాల్పుల విషయమై విచారణ జరిపించుటకు జి. రాఘవ పట్టిగారి నియామకంగురించి ఆక్షేపణలురాగా హైకోర్టు జడ్జియగు ఇస్రాయిల్ గారు నియమింపబడిరి. గుంటూరుజిల్లా మేజస్ట్రేటుగారి సహాయంతో ఓ రైటుకార్యస్థలము గుంటూరులో గాని, జిల్లాలో యింకే యితర అనుకూలమగు స్థలమునందుగాని విచారణజరుపుటకు అవసర యేర్పాటులు గావించబడును. విచారణ తర్వాతం ఆరంభమగును.

## ఋణపరిష్కార బిల్లు.

మద్రాసు ఋణపరిష్కారబిల్లు గవర్నరు జనరలుగారి ఆమోదముకొఱకై పంపబడియున్నది. ఉత్తరహిందూస్థాన పత్రికలలో గవర్నరు జనరలుగారు బిల్లును నిరాకరించెదరని అభిప్రాయములు ప్రకటింపబడెను. కాని ఈ అభిప్రాయములు నిరాధారములైనవని తెలియుచున్నది. బిల్లునందలి క్లాజులు ఇండియా ప్రభుత్వాధికారములను భంగము కలుగజేయునా లేదా అని తెలుసుకొనుటకై ఇండియా ప్రభుత్వంవారు కేవలం న్యాయశాస్త్ర దృక్పథముతో బిల్లును పరిశీలించుచున్నారట. ఏమరకు గాని భంగము కలుగజేయునని ఎంచబడినచో దానిని సవరించుకొనుటకు మద్రాసు ప్రభుత్వమువారిని కోరవచ్చును, లేదా, ఇండియా ప్రభుత్వంవారు ఫెడరల్ కోర్టుద్వారా పరిష్కారం చేసుకొనుటకు కోరుదురుగాని బిల్లు మాత్రం నిరాకరింపబడదనియు, యేమాత్రం ఆలస్యంకూడ చేయబడదనియు తెలియుచున్నది.

## కాంగ్రెసేతర రాష్ట్రాలు

కాంగ్రెసేతర రాష్ట్రాలలోకూడ కాంగ్రెసు మంత్రులనుచూచి కొంత మార్పు కలుగుచున్నది. మిడ్నపూర్ జిల్లాలో శాసనోల్లంఘనోద్యమపుడు 150 కాంగ్రెసు సంస్థలు అక్రమసంఘములని బెంగాలు ప్రభుత్వమువారిచే అంక్ష పెట్టబడియుండెను. ఇప్పుడు 110 సంఘములపై యీ ఆంక్ష తొలగింపబడినది.

సింధురాష్ట్రంలో శాసనోల్లంఘన సందర్భమున ప్రభుత్వంవారు వశపరచుకొనిన కాంగ్రెసు వారి మోటారుబస్సులు మరల ఇచ్చివేయవలెనని ఉత్తర్వులు గావించబడెను.

వీరినిచూచైనా యింకా వెనకబడియున్న కాంగ్రెసుమంత్రులు కొంచెం వడిగా అడుగువేస్తే బాగుంటుంది.

## బీహారు, యు. పి. ప్రతిష్టంభన.

బీహారు, యు. పి. ప్రతిష్టంభన తొలగిపోయినది. రాజకీయఖైదీల విషయమై పరిశీలించు అధికారము మంత్రులకే వదలిపెట్టుటకు గవర్నరులు అంగీకరించిరి. రాజీనామాల యిచ్చిన కాంగ్రెసు మంత్రులు మరల పదవులను స్వీకరించి రాజకీయ ఖయిదీల విడుదల విషయమై అతిశీఘ్రముగ పరిశీలించుచున్నారు. ఇప్పటికే కొందరు విడుదలచేయబడిరి. ఇంకను మరికొందరు చేయబడుదురు. కేవలం ప్రతిష్టకొఱకు [illegible] నివ్వదయుం గవర్నరుజనరలు, ఇండియా గవర్నమెంటువారు మానిరి.

## శాసనసభకు 50 వేల రైతులు

సంయుక్త రాష్ట్ర శాసనసభ భవనమువద్దకు 50 వేల మంది రైతులు తమ కష్టసుఖములను కార్యాలను గురించి తెల్పుకొనుటకు వెళ్ళిరి.

ప్రతిఘాతి మంత్రులు; వారిని చేయుచున్న సైరాషను వద్దకు తెల్పుమని అన్నట వారికి అర్ధయమైయుంటుదు ఉపన్యసించిరి. రైతులను నేరక యుండుటకే తాను మంత్రిపదవి స్వీకరించెననియు, రైతులు శాంతము వహించవలెననియు, వారి కనుకూలమగు శాసనములు గావింపబడుననియు తెలిపిరి.

జవహార్లాలు గారు ఉపన్యసించుచు కాంగ్రెసువారు గావించిన వాగ్దానములను మరువలేదనియు, వాటిని నెరవేర్చుటకు సర్వప్రయత్నములు గావింపబడుననియు, కాంగ్రెసువారు పరిష్కరింప వలసిన సమస్యలలో కవులుదార్ల సమస్య చాల ముఖ్యమైనదనియు, తెలిపెను. కవులుదారులు ఎల్లఅందా ఐకమత్యము వహించుటవలన గలిగిన జరుగునానియు, 18 సం॥ముల నుండి ఉపయోగించుచుండిన తిరుగని జాతీయపతాకము నీడయందు రైతులు సహకారించి, ఐకమత్యముతోను నియమనిగ్రహముతోను ప్రవర్తింపవలెనని కోరిరి.

## ఢిల్లీ అసెంబ్లీ ప్రతిష్టంభన.

ఈమారు ఢిల్లీ అసెంబ్లీసభలో సైనికవ్యయము విదేశాంగశాఖావ్యయ అంశములు ఓటింగుకు రానందున వీటిమీద చర్చమాత్రం జరగవచ్చునని వైస్రాయిగారు చెప్పారు. కాంగ్రెసుపార్టీ, కాంగ్రెసు నేషనలిస్టుపార్టీ, ప్రభుత్వానుకూలమగు డెమొక్రాటిక్‌పార్టీలు యీ పద్ధతిని అంగీకరించలేదు. ఇండిపెండెంటు పార్టీకూడా వీరితో ఏకీభవించవచ్చు. ప్రభుత్వంవారు తమ అభిప్రాయాన్ని మార్చుకొనకపోతే అన్నిపార్టీలు కలసి చర్చకుపెట్టిన ప్రతి వ్యయాంశాన్ని నిరాకరించి బడ్జెటును పూర్తిగా త్రోసివేయుటకు ఆలోచనలు జరుగుచున్నవి. 2 తేది బడ్జెటుసమయాన ఎన్నుకొనబడిన సభ్యులు అన్నిపార్టీలవారు మెదవి మెదల్పక కూర్చొనియుండిరి ఒక్కడుకూడా మాట్లాడలేదు. భూలాభాయి దేశాయిగారు లేచి సభ్యులెవరును ఉపన్యసింపరనియు, వ్యయాంశములు ఓటుకుపెడితే నిరాకరిస్తారనియు తెల్పెను. ఈ ప్రతిష్టంభనమూచి అధ్యక్షులు సభను 8 తేదికి వాయిదావేసిరి.

## తూ॥ గో॥ జిల్లా వ్యవసాయకూలీ మహాసభ.

మార్చి 27 తేది ఆదివారము నాడు రాజోలు తాలూకా టేకిశెట్టి పాలెంలో రైతు మహాసభ జరుగును. జిల్లా స్థాయిసంఘ సభ్యులచే మారిన సంవత్సరమునకు ఎన్నుకొనబడే జిల్లా వ్యవసాయకూలీ సంఘాధ్యక్షులే మహాసభకు అధ్యక్షత వహించెదరు. ప్రారంభోపన్యాసమును మద్రాసు కార్మిక, పారిశ్రామిక శాఖల మంత్రిగారగు గౌ॥ వి.వి. గిరిగారిని ఆహ్వానించడమైనది. మార్చి 5 వ తేదీలోగా జిల్లా వ్యవసాయకూలీ సంఘ సభ్యులుగా చేరినవారు 25 గురికి మిగిలిన భాగమునకు ఒక్కొక్క ప్రతినిధి చొప్పున ఎన్నుకొని ఆ ప్రతినిధులపేర్లు మార్చి 25 వ తేదీలోగా మాకు (రాజోలు తాలూకా- టేకిశెట్టిపాలెం) పంపించవలయును. ప్రతినిధియగుటకు 4 అణాలు జిల్లా స్థాయిసంఘ సభ్యులెల్లరు వేరుగ ఎన్నుకొనబడే అవసరములేకుండగనే ప్రతినిధులుగ పరిగణించబడుదురు.

### మహాసభా కార్యక్రమం.

26-3-38 శనివారము మధ్యాహ్నం 2 గం॥ విషయ నిర్ణయసభ (జిల్లా స్థాయిసంఘ సభ్యులు మాత్రమే.)

27-3-38 ఆదివారము ఉదయం 7 గం॥కు ఊరేగింపు 11 గం॥కు మహాసభ ప్రారంభము

అల్లూరి సోమరాజు,
ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి.

రాజకీయఖైదీలను ప్రత్యేకముగ మంచుటకును నేరములు చేసిన ఖైదులకును వీరికిని భేదముంచుటకును తగిన సంస్కరణములు మధ్యరాష్ట్ర కాంగ్రెసుమంత్రులు గావించుటకు ప్రయత్నించుచున్నారు.

## ఆదిపెలమ సభ

### నెల్లూరు-ఏప్రెలు 16-17

ఆహ్వానసంఘ సమావేశం
13—3—38.

కడప-చిత్తూరు - నెల్లూరు జిల్లాల ఆదిపెలమ మహాసభ ఏప్రెలు 16-17 తేదులలో నెల్లూరు పురమందిరమున జరుగునట్లు 30-1-38 తేది సమావేశమైన ఆహ్వానసంఘంవారు తీర్మానించారు.

ఆహ్వాన సంఘంవారి ప్రార్థనమేరకు శ్రీ యుత యస్. వెంకటనర్సయ్య బి. ఎ. గారు (కంగుంది సంస్థానం దివాను) మహాసభాధ్యక్షత వహించుటకు దయతో సంగీకరించిరి.

మహాసభజరుపుటవలయు అన్ని ఏర్పాట్లు చేయుటకు ఆహ్వానసంఘమువారు మార్చి తే 13 ది ఆదివారం సాయంత్రము 4 గం॥ జమీన్‌రైతు ఆఫీసులో సమావేశమగుదురు. సభ్యులెల్లరు విచ్చేయప్రార్థన.

జి. వి. చలపతి,
కార్యదర్శి.

మాంచిహోటాలు

ఎక్కడ బాబూ?

నెల్లూరు—ట్రంకు రోడ్డులో నల్లపరెడ్డి సుబ్బారెడ్డి భవనంలో—

కోమలవిలాస్

!

అనేహోటల్ అన్నివిధాలా సౌకర్యంగా- రుచిగా- ఆరోగ్యంగా ఉంటుందని ప్రజ లంటారు.


భోజనం

ఫలాహారాలు

—శెరిగోచేయదలేగారు!

అదరం- నినుకు నిజేశ్చదలుగాదా ఆక్కనే ఉన్న దని ప్రజాభిమతం—

ప్రసిద్ధి జెందినవి.




ఎల్లప్పుడు వాడుడు.



## గ్రామనౌకర్ల తలారీల బాధలు.

### కార్మికమంత్రి గారి వి. వి. గిరిగారికి మొఱపెట్టుకొనుట.

20—3—38 తేదిన పాంచేట తాలూకా గ్రామనౌకర్లు, తలయారీలు మద్రాసుప్రభుత్వ కార్మిక, పారిశ్రామిక, సహకారశాఖామంత్రులు గారగు వి. వి. గారికి గిరి సమర్పించుకొన్న విన్నపంలో తమయిబ్బందులను గురించి యిట్లు తెలుపుకొనిరి:—

"కంపలకోలని, కేలకోలని తిరములు పుచ్చుకొను ప్రభుత్వోద్యోగులకు వారు చేయవలసిన విధులు, పనిచేయవలసిన కాలము నిర్ణయింపబడియున్నది. వారికి సెలవులు, పింఛను, ప్రయాణపు ఖర్చులు, బత్తెములు మొదలగు సహాయములు కల్పింపబడియున్నవి. మేము చేయవలసిన పనులకు మితిలేదు. కాల నిర్ణయము మా అంతేకున్నలేదు. రాత్రింబగళ్లు కష్టపడి పనిచేసినా ఒక్కరి పొట్టకైనను కడుపునిండా తిండిలేదు. కష్ట మొచ్చినా రోగ మొచ్చినా సెలవులేదు. ప్రయాణపుఖర్చులు లేవు, బత్తెములు లేవు, పింఛనులు అసలేలేవు. ఇంతకష్టపడి సేవ చేయుచున్నను మాకు యే సహాయములు కల్పించకుండుట యెట్టిన్యాయమో ఆలోచింపగోరెదము.

ఒక అర్జనా, లేక ఒకా తహశీల్దార్లతో తాలూకాకచ్చేరికి చేరగలకాగితమునకై మమ్ము మా గ్రామమునసబులు (కార్ణీలు) దయా దాక్షిణ్యములేక 10, 15, 20 మైళ్ల దూరములోనున్న కచేరీలకు వెళ్లమని హుకుము లిచ్చుచుందురు. రానుపోను రేపు 20, 30, మైళ్లదూరమో నడచిపోయి, గుమాస్తాలయొక్కయును, తహసీల్దార్లయొక్కయును ఆగ్రహానుగ్రహములకు గురియై వారు పెట్టిన చీవాట్లుతిని, సమయం గాదన్న రాత్రియందు పడియుండి, లేచి భర్యంతిని, ఇంటికి తిరుగునని నడచివచ్చునప్పటికి కనీసం 2, 3 అణాలైన ఖర్చయితీరును. ఈకొంచెము మాదనాలు మా కుటుంబానికంతకు ఒకపూట భర్యం. ఇది యెంతఘోరమో ఆలోచింపగోరెదము. ఒక అణా దబ్బులతో జరుగగలదానికై మమ్మింత శ్రమపెట్టుట యేమిన్యాయము!

ప్రతిఅధికారికి మేము లోకువే. ప్రతీ అధికారియు మాచే నౌఖరీ చేయించుకొనుచు, వారి స్వంతపనులు చేయించుటకుకూడ సంశయించరు. చేయమన్న మాపైని రిపోర్టులు శిక్షలు, జరిమానాలు తప్పవు. మేము నోరులేని అనాదులమగుటచే మాకష్టములను విచారించువారు లేరు. అడుగడుక్కూ అడ్డంకులు ఉండుటవలన మా లేక ప్రభుత్వద్వారము కదకు వెళ్లదు.

శక్తిసామర్థ్యము లుడుగునంతవరకు ప్రభుత్వమునకు సేవచేసి శక్తితగ్గినతర్వాత నిరాధారులమై నౌకరి చాలించుకోవలసి వచ్చుచున్నది. ఇతర ఉద్యోగులకు కలుగచేసిన పింఛను, ప్రావిడెంటు ఫండు, గ్రాంటు డ్యూటి Pension, Provident Fund, Rrtirement Fund or Grant Duty) మొదలగు ఏ సహాయముకూడ మాకు గావించకుండుట ఎంతన్యాయమో మీరే ఊహింపవచ్చును. ఇట్టి ఆవేదనములు మనుగలవు గాన మాకష్టములు విచారించి వానిని నివారించుటకు తమరు పూనుకొనవలసినదిగా ప్రార్థించుచున్నాము.

దారిద్ర్యమును భరింపలేక ఒక రైల్వే గేటు జవాను, అతనిభార్య యిద్దరు పిల్లలతో ప్రాణత్యాగము గావించుకొనిరి.

## ఆంధ్రవైద్య పరిషత్సభలు

### ప. గో. జిల్లా, విజయరాయి గ్రామములో జరుపబడును.

వైద్యసభలు 1938 సం॥ ఏప్రియల్ మాసాంతము లోపల పశ్చిమ గోదావరిజిల్లా విజయరాయి గ్రామమున జరుపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

ఈ సంవత్సరము వైద్య పరిషత్సభలయందు 4 విధములైన వాదములు, చర్చలు జరుపుటకు ఏర్పాట్లు చేయబడినవి. అవి 1. శాస్త్రములయందలి సందిగ్ధ విషయములకు సంబంధించిన వాదములు, 2. పరిశీలనా విషయములు, 3 గ్రంథపరిశీలనములు, 4. ద్రవ్యపరిశీలనములు అనునవియై యున్నవి.

### (1) వాదవిషయములు.

1. అన్నపానద్రవ్యములు ధాతువులుగ పరిణమించుటకు మాసము కాలముపట్టుననియు ఒక్కదినమునకే పరిణామము కలుగుననియు రెండువిధములుగ శాస్త్రములయందు చెప్పబడినది. ఇందు సిద్ధాంతమేది?

2. సిరాధమనీ స్రోతఆశయములకు భేదము కలదనియు లేదనియు రెండువాదములు కలవు. అందు సిద్ధాంతమేది?

3. జఠరాగ్నియు పాచకపిత్తమును ఒక్కటేనా? వేరైనవా?

4. (క) శారీరవిషయము:— వెయిన్సులకు (Veins) సిరా శబ్దమును ఆర్టరీలకు (Arteries) ధమనీశబ్దమును నెర్వులకు (Nerves) నాడీశబ్దమును వాచకములుగా వాడుకొనవచ్చునా?

(ఖ) వ్యాధివిషయము:— డైబిటీస్ (Diabetes) అని ఆంగ్లవైద్యమున వాడబడువ్యాధి ఆయుర్వేదమునందు చెప్పబడిన మధుమేహము కాగలదా?

(గ) టైఫాయిడు (Typhoid) అని ఆంగ్లేయవైద్యులు పిలుచువ్యాధి ఆయుర్వేదమునందు చెప్పబడిన సన్నిపాతము కాగలదా? మరేది?

(ఘ) కన్సమ్షన్ (Consumption) ట్యూబర్క్లోసిస్ (Tuberculosis) అని ఆంగ్లేయ వైద్యమున పిలువబడు వ్యాధులు క్షయ రాజయక్ష్మ యనువ్యాధులు కాగలవా?

### (2) పరిశీలనా విషయములు.

(క) హిస్టీరియా (Hysteria) బ్లడ్ ప్రెషర్ (Blood pressure) అని ఆంగ్లేయమున చెప్పు వ్యాధులు ఆయుర్వేదమునందు చెప్పబడిన ఏ వ్యాధులలో చేరును?

(ఖ) విషమ జ్వరమునకు క్వినైన్ ఉపయోగించక చేయదగిన చికిత్సావిధానము.

(గ) శారీర సంస్కారము.

(ఘ) ఆంధ్రుల ఆహారములు.

### (3) గ్రంథ పరిశీలనము.

నూతనముగ గ్రంథములు రచించినవారు తమ గ్రంథములను పరిశీలనకు పెట్టవచ్చును లేదా— ఇది వరకు ముద్రింపబడిన గ్రంథములయందలి గుణదోషములు వెల్లడిచేయవచ్చును.

### (4) ద్రవ్య పరిశీలనము.

ఈ విభాగమున సంకీర్ణద్రవ్యములను గురించి చర్చజరిపి విషయములను నిర్ధారణచేయవచ్చును.

వైద్యులగు భాగములయందును చేర్చవలసిన విషయములు ఇంకను ఉన్నయెడల ఆహ్వానసంఘమునకు తెలిపిన కార్యక్రమమున చేర్చుటకు ఆలోచించెదరు.

### (5) వైద్య విద్వత్సమ్మేళనం.

పై సమ్మేళనముకూడ పై ఆంధ్రవైద్య పరిషత్సభలతోపాటు జరుగును. ఈ సమ్మేళనమునకు వైద్యవిద్వాంసులు మాత్రమే ప్రతినిధులుగా నుందురు. ప్రతినిధి రుసుము రు 1-0-0.

వివరములకు యీదిగువవారికి వ్రాసుకొనవలెను.


(1) ఆహ్వానసంఘ ప్రధానకార్యదర్శి:— కందాడై శ్రీరామ నరసాచార్యులుగారు విజయరాయి, ఏలూరు, పశ్చిమగోదావరిజిల్లా.

(2) ఆహ్వానసంఘ కార్యదర్శి:— వైద్యావధాని కందుకూరు వెంకట సుబ్బారావుగారు, ధన్వంతరీ శాస్త్రశాల, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా.




ముఖ్యముగా బిడ్డలకు
డోంగ్రే
గారి
బాలామృతము

శ్రీమాన్ పండిత చక్రవర్తి శ్యామయ్యంగారు,
నెల్లూరు మునిసిపల్ ధర్మాయుర్వేద వైద్యాలయప్రధానవైద్యులు ఇట్లు వ్రాసిరి:—




వైద్యులు పెంచల నారసింహుని
పేటెంటు చర్మరంజక్ (రిజిష్టర్డు)
చర్మరోగముల కిదియె మొదటి దివ్యౌషధమని నానుభవమువలన కనుగొంటిని. ఒక్కపూతలోనే గుణమియ్యగలిగిన సామ్యునాపను.
చర్మరంజన్ డిపో (రిజిష్టర్డు)
ట్రంకురోడ్డు, నెల్లూరు.

నమ్మకమైన నగల వర్తకులు
గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు
చిన్న బజారు, నెల్లూరు.
బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల కమలములతో నగలు తయారుచేసి యివ్వబడును.

నకలు మందుల చూచి మోసపోకుడు

40 సంవత్సరములుగా ప్రఖ్యాతిచెందినది. కేవలము ఔషధనిర్మాలని.

# అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.




తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారకోలును, పొట్ట పోటొట్టును, తేళ్లకాటుల క్షేమింపును, వాపుల రూపుమాపును, దద్దును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,

మద్రాసు, బొంబాయి, కలకత్తా.



స్టౌ బీడీ




ఒకసారి పీల్చి పొగాకునందలి సువాసన గమనింపుడు.


## నెల్లూరు తాలూకా వార్తలు.

1945 ఫిబ్రవరిలో నెల్లూరు గ్రామకరణాలకు కొత్త పట్టాలు తీసుకొనకుండా విరాళించినందుకు గాను కొందరు గ్రామకరణాల గ్రామములను, రివిన్యూయిన్‌స్పెక్టరు యుద్ధకు ఆఫీసులో కట్ట కప్పగించారు.

ఇప్పటి వరకు సంవత్సరం అయినా కట్టలు తిరిగి తెచ్చి చేయకుండా పట్వారీ చేయవలసిన ప్రయత్నం చేయుచున్నట్లు తెలియు చున్నది. మామూలు గావుండే రీతిలోనే అక్రమంగా తీసివేశారు.

—ఒక రైతు.


కావలెను.

## ప్రెసిడెన్సి ప్రావిడెంటు

### అండ్ జనరల్ ఇన్స్యూరెన్సు కంపెని, లిమిటెడ్.

(హెడ్ ఆఫీసు : బొంబాయి — స్థాపితము 1924)

జీవిత ఆదాయం రు 8 లక్షల పైగా

జారీచేసిన పట్టాలు 40 వేలు మించినది

సంవత్సర ఆదాయం రు $2\frac{1}{2}$ లక్షలు మించినది.

రు 50 వేలకుపైగా క్లెయిములు చెల్లించబడినది.

15, 18 20 ఏండ్ల ఎండో మెంటు పాలసీలు, యావజ్జీవిత లిమిటెడ్ పాలసీలు 15, 20 సంవత్సరములకు మగవారికి, ఆడవారికి 45 సం॥ వయస్సువరకు జారీచేయబడును. నెల 1-కి ప్రీమియంకు నూత్రమే మెడికల్ పరీక్ష లేదు.

నమ్మకమైనట్టియు, చురుకైనట్టియు ఏజెంట్లు కావలెను.

వివరములకు:— యిన్‌స్పెక్టరు,
269 రంగనాయకులపేట
నెల్లూరు.

సూపరింటెండెంటు,
బృందావన గార్డన్సు, ఇబ్రహీం కాలనీ,
ఎగ్మూరు, మద్రాసు.



తెలుగు అద్వితీయ ఫిలింరాజం.

# కృష్ణ జరాసంధ

విడుదల - మార్చిలో.



తారాగణము.

జరాసంధ :— గగ్గయ్య
కృష్ణ :— కొచ్చర్లకోట
దుర్జయ :— కె. సత్యనారాయణ
కార్తికేయ :— రామకృష్ణశాస్త్రి
భీమ :— లక్ష్మయ్య
సహదేవ :— బ్రహ్మానయ్య

రాజమ్మ
దుర్గాబవాని
అంజనీభాయి

డైరెక్టరు: చిత్రపు నరసింహారావుగారు
మ్యూజికల్ డైరెక్టరు:— గాలిపెంచల నరసింహారావుగారు
కథకులు:— శతావధాని వేలూరి శివరామ శాస్త్రిగారు
కీర్తనలు:— బలిజేపల్లి లక్ష్మీకాంత కవిగారు

*Apply for Booking:*

**Jaya Films Ltd.,**

*Mirjapurhouse, Mylapore MADRAS.*

ZAMIN RYOT. R. No. M. 3152.

నెల్లూరు శ్రీరామా ఫిలిమ్సువారి

# చిత్రనళీయము

వేనకువేలు ప్రజల నాకర్షించుచున్నది.

ఇప్పుడు

నెల్లూరు వినాయక సినిమాలో

వేలకొలది ప్రజల నాకర్షించుచున్నది.

ఇంతటి రమ్యమైన, రసవంతమై రాణివాసపు

మోహగాథ ప్రపంచమందెచ్చటను కానరాదు.

పంచమవేదమైన మహాభారతములోని

పురాణపుణ్యకథ యిది.

ధర్మరాజువలెజూదమాడి రాజ్యమునుగోల్పోయి

అడవులపాలై కష్టములపాలైన మహారాజు

మరొకడు కలడా?

చిత్రనళీయం ఆంధ్రభాషలో ఆణిముత్యం!

మెరుగుపెట్టిన మేల్మిబంగారం!

సానబెట్టిన వన్నెకెక్కినవజ్రం!



నవరసభరితం! నలభీమపాకం! చిత్రనళీయం!

నేటికిది టాకీఫిల్ముగా లోకానికి లభించింది!

నేటికిది తెలుగుభాషలో తెరమీద కెక్కినతొలకరి మెరుపుతీగె!

కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారు డైరెక్టుగాఉండి ఫిలిం తీయించిరి.

అద్భుతమైనఅంతఃపురవాసములు.అతిమనోహరమైనరాణివాసములు.

అప్సరసలవంటిఆరాచకన్నెలు శృంగారతరంగాలలోఓలలాడించెదరు.

స్వయంవరానికిరండి స్వయంగా తెలిసికోవచ్చు!

రసికజనమనోరంజని శ్రీరంజని దమయంతిపాత్ర నటించును.

అందములవిందు ఇందువదనయై నటించును.

మురిపెముల గురిపించును.

రాణివాసపుకీర్తి రాణింపచేయును

ఆమెమాటలు మరుని తూపులు

ఆమెపాట వరహాలమూట.

మాధవపెద్ది- నలునిపాత్ర నటించును.

ఈ నటసార్వభౌముడు నలసార్వభౌముడై

శో భి ం చు ను.

రాజసములో రవ్వంత కొరతలేదు.

గాంభీర్యము పుంజీభవించెను.

చక్రవర్తులకు సాటి — నటులలలో మేటి.

సొంపయిన సీనులు — యింపయిన పాటలు.

వేయిమాటలేల? — ఒక్కమాట వినండి.

చేవదీరిన నటులు ఈచిత్రనళీయంలో ఉన్నారు.

మీ మీ నగరములలో కన్నుల కరవుదీర

చూ డ ం డి !!

ముఖ్య పాత్రధారులు.

మాధవపెద్ది— కృష్ణస్వామి—
అద్దంకి— నటేశయ్యా—
నాగరాజరావు— సంగీతరావు—
కాశీచెంచు— బాలన్—

శ్రీరంజని—
శకుంతల—
లక్ష్మీరాజ్యం—
సరసీరుహాం—
శంకరమ్మ—
రత్నం—

For Booking Apply to:

## Sree Rama Films Ltd.,

NELLORE.

Printer Publisher, and Editor—N. V. Rama Naidu Zamin Ryot Press, 92 Danduvari St, Nellore.